ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చిన బాధితుల నుంచి కలెక్టర్ 109 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. వచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్‌అలీ, వివిధశాఖల జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

రోగులకు భోజనం అందిస్తున్న బాజీరావు కుటుంబ సభ్యులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లట్టుపల్లికి వాసి పంతుల బాజీరావు స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు భారతమ్మ, మల్లాజీ, రజినితోపాటు పలువురు సోమవారం వైద్యశాల, ఆవరణలో ఉన్న 50 మంది రోగులు, వారి సహాయకులకు ఒక్కపూట భోజనంతోపాటు పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు.

ఎన్‌హెచ్-167ని డబుల్‌రోడ్డు మీదుగా నిర్మించాలి

నాగరకర్నూల్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వం చేపట్టిన కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి(ఎన్‌హెచ్-167)ని ప్రస్తుతం ఉన్న డబుల్ రోడ్డు మీదుగా నిర్మించాలని ప్లాట్లు, భూములు కోల్పోతున్న బాధితులు సోమవారం కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దేశిటిక్యాల శివారులోని సర్వేనెంబర్ 12, 3, 14, 20, 21, 22/1, 23, 24, 25, 30, 35, 36 భూముల నుంచి వెళ్తుండడం వల్ల చాలామంది ప్లాట్లు, భూములను కోల్పోతున్నారన్నారు. ప్రాజెక్టులో భూములు నష్టపోయిన రైతులు పెద్దమొత్తంలో డబ్బులు చెల్లించి ప్లాట్లు కొనుగోలు చేశారని, మీ ప్లాట్లు, భూముల మీదుగా జాతీయ రహదారి వేస్తే తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. జాతీయ రహదారి వేసే విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో బాధితులు సుదర్శన్‌గౌడ్, రమేశ్, గోవిందర్‌రెడ్డి, లత, సులోచన, సరిత, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, సుగుణమ్మ, శారద, విమల, నాగయ్య, రేణుక, రాధ, పాపల్ రావు, ఎల్లగౌడ్, సేవ్య ఉన్నారు.

పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మలు ఆడుతున్న బాలికలు, టీచర్లు

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 30 : మండలంలో బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. సోమవారం మండల కేంద్రంలోని గుడ్‌షెపర్డ్ పాఠశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఇంటినుంచి తీసుకొచ్చిన పూలతో బతుకమ్మలను పేర్చిన బాలికలు, మహిళా ఉపాధ్యాయురాలతో కలిసి సంప్రదాయ పాటలతో బతుకమ్మలను వేశారు. దసరా సెలవులతో చివరి రోజు పనిదినం కావడంతో సాయంత్రం వరకు బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలో ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానల్లో అధికఫీజులపై చర్యలు తీసుకోవాలి

ఏవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న కేవీపీఎస్ బృందం

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ దవాఖానల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ దవాఖానలను తనిఖీ చేయాలని సోమవారం కేవీపీఎస్‌బృందం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ప్రైవేట్ దవాఖానలను తనిఖీ చేయాలన్నారు. వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. చాలా చోట్ల ప్రైవేట్ దవాఖానల్లో మౌలిక వసతులు లేకుండా నడుపుతున్నారని, ప్రభుత్వాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రైవేట్ దవాఖానల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్ స్పందించి ప్రైవేట్ దవాఖానల్లో ఆకస్మికతనిఖీలు నిర్వహించాలని వారు కోరారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌కు వినతి ఇచ్చినవారిలో కేవీపీఎస్ బృందం సభ్యులు కాశన్న, సత్యనారాయణ, కృష్ణ, రాజు సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

ఏజెన్సీ గిరిజన అభ్యర్థులకు న్యాయం చేయాలి

డైరెక్టర్‌ను కలిసిన ఏజెన్సీ గిరిజన అభ్యర్థులు

అచ్చంపేట, సెప్టెంబర్ 30 : అచ్చంపేట ఏజెన్సీ ప్రాంతంలోని 2008 డీఎస్సీ గిరిజన అభ్యర్థులకు న్యాయం చేయాలని సోమవారం పాఠశాల డైరెక్టర్ నర్సింహారెడ్డిని కలిసి విన్నవించారు. టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన అభ్యర్థులు కలిసి వినతిపత్రం అందజేశారు. 2008డీఎస్సీలో ఏజెన్సీ ఏరియాలో చూపించిన పోస్టులు ఏజెన్సీ అభ్యర్థులతో భర్తీ చేయకుండా మైదాన ప్రాంత గిరిజన అభ్యర్థులను సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు పిలువడం వల్ల గిరిజన అభ్యర్థులకు నష్టం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్ తెలిపారు. కలిసిన వారిలో అభ్యర్థులు సైదులు, బిక్కు,రవి, జైపాల్, హరిలాల్, అమర్‌సింగ్, లాలు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

- ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్ దంపతులను సన్మానించిన ఎస్పీ రఘునాథ్

ఏఎస్సై వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగ విరమణ సహజమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. జిల్లాలోని తెలకపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న మల్లయ్య, హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ పొందడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులను ఎస్పీ కార్యాలయంలో సన్మానించారు. కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ, ఎస్పీ సీసీ బాలరాజు, జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఏఎస్సై గుణవర్ధన్‌తోపాటు పదవీవిరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ద్వారా ఏడు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికి ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులను ఆదేశించారు. న్యాయం చేయాలంటూ మూడు, భూమి పంచాయతీకి సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయి.

సబ్‌జైల్‌ను సందర్శించిన జడ్జి

సబ్‌జైల్‌ను సందర్శిస్తున్న జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌ను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి సబిత సందర్శించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా సేవా సంస్థ కార్యదర్శి సబిత సబ్‌జైల్‌ను పరిసరాలను, వంట గదులను, ఆహార పదార్థాలను, నిత్యావసర సరుకులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఖైదీలతో సమావేశమై వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదులను పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉంటే వారికి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నాగరాజు, సంస్థ సిబ్బంది దేవి ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

క్రీడాకారులతో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం దవాఖానలో మెడికల్‌వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వార్డులను పరిశీలించారు. అచ్చంపేట ఏరియా దవాఖానలో డాక్టర్లు, సిబ్బందిచే సమీక్ష లో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. చికిత్సకోసం వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వరమే వైద్య సేవలు అందించేవిధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు, డీసీహెచ్ రామకృష్ణ, మార్కెట్ చైర్‌పర్సన్ రజితమల్లేశ్, డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నిహంగులతో రాజీవ్‌స్టేడియం నిర్మిస్తాం

అచ్చంపేట, సెప్టెంబర్ 30 : అచ్చంపేటలో ఎన్టీఆర్ మినీస్టేడియాన్ని క్రీడాకారులకు కావాల్సిన అన్ని హంగులతో వసతులు కల్పించి రాజీవ్‌గాంధీ స్టేడియంగా మారుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం స్టేడియంలో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జోనల్ స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా పోటీలు ప్రారంభించారు. నవంబర్ 5,6,7 తేదీల్లో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అచ్చంపేటకు నిర్వహించిన జోనల్‌స్థాయి క్రీడాపోటీలు నిర్వహించి జట్లను ఎంపిక చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లానుంచి 600 మంది విద్యార్థులు పాల్గొనగా 8 ఈవెంట్స్‌లకు 248 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు పీడీ, పీఈటీలు భీమ్లా, ఆంజనేయులు, నరేష్ తెలిపారు. అచ్చంపేట మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియంలను రూ. 11కోట్లతో కావాల్సిన వసతులను కల్పించి అచ్చంపేట స్టేడియాన్ని తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో పీవో రోహిత్రోపిడి, డీటీడీవో ఫిరంగి, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, రజితమల్లేశ్, కాశన్న యాదవ్, రామనాథం, పాండు, లచ్చు నాయక్, తిరుపతయ్యగౌడ్, డీవైఈవో శంకర్, ఏసీఎంవో తిరుపతయ్య, హెచ్‌ఎంలు, వార్డెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విధులను గుర్తిస్తేనే ఉద్యోగికి సంతృప్తి

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 30 : విధులను గుర్తిస్తే ఉద్యోగికి సంతృప్తిని ఇస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేటలో బీకే ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గిరిజన కార్పొరేషన్‌లో విధులు నిర్వహించిన పూరి సాయిబాబు, పూరి శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా అదృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 30 : మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన కేశమోని లక్ష్మమ్మ అనే మహిళ అదృశ్య వైనట్లు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం తన వ్యవసాయ పొలంలో పశువులను మేపడానికి వెళ్లి లక్ష్మమ్మ తిరిగి సాయంత్రం ఇంటికి రాలేదు . దీంతో తనబంధువుల ఇంటికెళ్లి ఉండొచ్చని ఆరా తీయగా ఆచూకీ లభించలేదు.. అయితే ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఆమె పశువులను ఎత్తుకెళ్లారు. అప్పటి నుంచి ఆమె మానసికంగా కృంగిపోతూ ఉండేదని కుటుంబసభ్యులు తెలిపారు. లక్ష్మమ్మ వయస్సు దాదాపు 60 ఏండ్లు ఉంటాయని, కళ్ల జోడుపెట్టుకుంటుందని ఎవరికైన ఆచూకీ తెలిస్తే 7989804023 కాల్ చేయాలని కోరారు ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

దేవేందర్ (ఫైల్)

లింగాల, సెప్టెంబర్ 30 : లింగాల సమీపంలోని ధారారం రోడ్డుకు వెళ్లే మార్గంలో లభ్యమైన గుర్తుతెలియని మృతదేహాన్ని ఆంగోత్ దేవేందర్ (22)గా గుర్తించినట్లు అచ్చంపేట సీఐ రవీందర్ సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మూడురోజుల క్రితం మండల కేంద్రానికి సమీపంలోని పంట పొలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లుగా తెలియడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. మృతుడివద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా మృతుడు లింగాలకు చెందిన ఆంగోత్ దేవేందర్‌గా గుర్తించినట్లు తెలిపారు. లింగాలకు చెందిన కంపలింగస్వామి, ఉల శంకర్ అనే రైతులు మొక్కజొన్న పంటకు అడవిపందుల బెడదనుంచి కాపాడుకునేందుకు పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు దేవేందర్ రోడ్డు వెంబడి వస్తుండగా బహిర్భూమికని వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్‌కంచెలో చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. ఈ ఘటనలో ఇరువురు వ్యక్తులపై కేసున మోదు చేసి శవాన్ని పోస్టుమార్టం అనంతరం మృతుడి కుటుంబానికి అందజేసినట్లు సీఐ తెలిపారు. మృతుడితల్లి సోమి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వయోవృద్ధులు చిన్నారులతో సమానం

అచ్చంపేటలో మాట్లాడుతున్న జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారిణి రాజేశ్వరి

- జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారిణి రాజేశ్వరి

అచ్చంపేట రూరల్/అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 30 : వయోవృద్ధులు చిన్నారులతో సమానమని జిల్లా స్త్రీ, శిశుసంక్షేమశాఖాధికారిణి రాజేశ్వరి అన్నారు. సోమవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 9వ వార్డులోని ఓ అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వృద్ధులు చిన్నారులతో సమానమన్నారు. కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మి, ఏసీపీపీవో కమల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అమృతమ్మ, సువర్ణ, కో ఆర్డినేటర్ ప్రదీప్ పాల్గొన్నారు. కాగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 10వ వార్డులో సూపర్‌వైజర్ అమృతమ్మ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీచర్ సంధ్య, సుగుణ, లలిత, భారతి, చంద్రకళ పాల్గొన్నారు. ఎస్‌వీ గుప్తా వృద్ధాశ్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్, జిల్లామహిళా శిశు సంక్షేమశాఖాధికారి రాజేశ్వరి, సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి శివశంకర్, బాలాజీ, లింగాచారి, నరేష్, లింగారెడ్డి, సంధ్యారాణి, గణేష్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో...

కల్వకుర్తి, సెప్టెంబర్ 30 : కల్వకుర్తి పట్టణంలోని డీడబ్ల్యూవో పీబీఎస్ అండర్ మేనేజ్‌మెంట్ ప్రభుత్వ వృద్ధాశ్రమంలో సోమవారం గ్రాండ్ పేరెంట్స్‌డేను నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో భాగ్యమ్మ, సూపర్ వైజర్లు వృద్ధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతి,లక్ష్మి, దేవమ్మ, రషీదా, అరుణ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ అలీషా, నిర్వాహకులు వెంకటయ్య, కోఆర్డినేటర్ పద్మమ్మ, అసిస్టెంట్ హోం కోఆర్డినేటర్ పరమేశ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో వృద్ధులను సన్మానిస్తున్న అధికారులు

పెద్దకొత్తపల్లిలో వృద్ధులను సన్మానిస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని గంట్రావుపల్లిలో అంగన్‌వాడీలో సోమవారం వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆహార నియమాలు పాటించడంతోపాటుతో 60 ఏండ్లు నిండిన వారు వృద్ధులుగా మారుతున్నారన్నారు.

లింగాలలో..

లింగాల/ఉప్పునుంతల, సెప్టెంబర్ 30 : లింగాల, ఉప్పునుంతల మండలంలో సోమవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం రేణుక, టీచర్లు గీతా, భార్గవి, పద్మ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు

తాడూరులో గ్రామపంచాయతీ సిబ్బందికి కిట్లను అందజేస్తున్న దృశ్యం

తాడూరు, సెప్టెంబర్ 30 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని 24 గ్రామాల్లోని పంచాయతీ సిబ్బందికి బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసులు హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, డీపీవో రామ్మోహన్, ఎంపీవో బ్రహ్మచారి, సెక్రటరీ పవన్ ఉన్నారు.

పంచాయతీ సిబ్బందికి వైద్యశిబిరం

అమ్రాబాద్ సెప్టెంబర్ 30 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీలో వైద్యులు రమాకాంత్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎంపీడీవో వెంకటయ్య సోమవారం తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి బీపీ, షుగర్, సాధారణ ఆరోగ్య చికిత్సలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైద్యసిబ్బంది, అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్యపరీక్షలు

వంగూరు, సెప్టెంబర్ 30 : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో వైద్యపరీక్షలు నిర్వహించారు. వారికి బీపీ, షుగర్‌తో పాటు రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రుతి, సీహెచ్‌వో సుధాకర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

బల్మూరు, సెప్టెంబర్ 30 : గ్రామపంచాయతీలో విధులను నిర్వహిస్తున్న కార్మికులకు వైద్య పరీక్షలను చేయించామని ఎంపీడీవో రాఘవులు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలంలోని జీపీల్లో పనిచేస్తున్న కార్మికులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలను చేయించారన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నర్సింహారెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రానీయొద్దు

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, సెప్టెంబర్ 30 : విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగనీయొద్దని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా పరంగా ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏడీ, ఏఈలు పాల్గొన్నారు.

డీఎస్సీలో రాము ప్రతిభ.. జిల్లాలోనే సెకండ్ ర్యాంక్

రాము

పెంట్లవెల్లి, సెప్టెంబర్ 30 : సోమవారం విడుదలైన డీఎస్సీ ఫలితాలలో పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన రాము ప్రతిభ చాటాడు. ఎస్‌జీటీ ఓపెన్ కేటగిరిలో జిల్లాలోనే రెండోర్యాంక్ సాధించాడు. స్థానికులు అతడిని అభినందించారు.

స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, సెప్టెంబర్ 30 : కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతపై పట్టణ వాసులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా సాగింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా సేవలాంటిదేనని ర్యాలీలో ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహబూబ్‌షేక్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శివ, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగాల నుంచి పశువులను కాపాడుకుందాం

వెల్దండ, సెప్టెంబర్ 30 : రోగాలబారి నుంచి పశువులను కాపాడుకుందామని మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మండలంలోని కేశ్లే తాండలో పశువైద్యశాఖాధ్వర్యంలో పశువైద్యసిబ్బంది పశువులకు గాలి కుంటువ్యాధి నిరోధక టీకాలు వేశారు. ప్రతిఒక్కరూ పశువులకు టీకాలు వేయించి, పశుసంపదను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నరేశ్‌రెడ్డి, నరసింహ, బాలు, రైతులు శ్రీను, గోపాల మిత్రలు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 30 : కల్వకుర్తి, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటీల్లో యువజన కాంగ్రెస్ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసివినతిని అందించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ గౌడ్, బాలరాజు, రాజశేఖర్, శ్రీకాంత్, జావేద్, రమేశ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 30 : ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో జరిగిన 68వ ఎస్టీఎఫ్ఐడివిజన్‌స్థాయి క్రీడాపోటీల్లో తమ విద్యార్థులు పాల్గొని అండర్-17 బాలికల విభాగంలో వాలీబాల్‌లో రేఖ, శివాని, శ్రీవల్లి, కనిమోళి ప్రథమ బహుమతిని, అండర్-14 బాలుర విభాగంలో వాలీబాల్‌లో దేవేందర్, ప్రవీణ్ ప్రథమ బహుమతులు సాధించారని, జిల్లా స్థాయికి నాగేశ్, నాగార్జున, సిద్ధు, ఐష్, గౌరీ ఎంపికైనట్లు తెలిప